క్లుప్తంగా

వినుకొండ ఏజీపీగా జయప్రకాష్



నరసరావుపేట టౌన్: వినుకొండ మున్సిఫ్ కోర్టు ఇన్‌చార్జి ఏజీపీగా న్యాయవాది గాలి జయ ప్రకాష్‌ను మంగళవారం నియమించారు. ప్రస్తుతం నరసరావుపేట సబ్ కోర్టు, మున్సిఫ్ కోర్టులకు ఏజీపీగా న్యాయవాది గాలి జయప్రకాష్ వ్యవహరిస్తున్నారు. వినుకొండ కోర్టు ఏజీపీ పోస్టు ఖాళీగా ఉండటంతో ఆస్థానంలో నరసరావుపేట ఏజీపీను ఇన్‌చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు జయప్రకాష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం..



నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం సాయంత్రం ఒకటో వార్డు, ఆరో వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గత ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమం గురించి ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు మద్దతుగా ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ కన్వీనర్ ఎస్.ఏ.హనీఫ్, వార్డుల ఎన్నికల ఇన్‌చార్జిలు డాక్టర్ చంద్రకిరణ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ యర్రంశెట్టి రాము, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, షేక్ గౌస్, ఎం.ఐ.ఎం పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, బండి వాసంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వేల్పూరులో ప్రతిష్ఠా వేడుకలు

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో నూతనంగా పునః ప్రతిష్ఠ చేయనున్న నీలకంఠేశ్వర బాల త్రిపుర సుందరిదేవి ఆలయ ప్రతిష్ఠా వేడుకల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో దక్షిణా మూర్తి నందీశ్వర, గణపతి, కుమారస్వామి, ద్వారపాలకుల విగ్రహాలతో పాటు కలశ ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 24న ఉదయం ప్రతిష్ఠా వేడుకలు వేద పండితుల వేదమంత్రాలు, మేళతాళాల నడుమ ఘనంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

పిల్లలూ.. అభినందనలు



వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆవుల దినేష్ రెడ్డి (582),వెంకటరఘు జగన్‌మోహన్‌రెడ్డి (569), పుల్లంశెట్టి పూజిత (554)లను పాఠశాలలో ఆవరణలో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసీ కమిటీ అధ్యక్షులు వంగూరి ప్రసాద్ రూ.10 వేలు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

రొంపిచర్ల: స్థానిక శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్ హైవే పక్కన గల షిరిడీ సాయిబాబా ఆలయంలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని దొంగలు బాబా ఆలయ గేటు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. ఆలయంలోని హుండీని గుడి వెనుక భాగంలోగల లోయలోకి తీసుకువెళ్లి పగులగొట్టి అందులో ఉన్న కానుకలను తీసుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ కె.పి. రవీంద్రబాబు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేదల దేవుడు జగనన్న



గ్రామాల్లో అభ్యర్థులకు స్వాగతం పలుకుతున్న మహిళలు



ప్రచారంలో పాల్గొన్న అనిల్‌కుమార్ యాదవ్, బొల్లా బ్రహ్మనాయుడు

- నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అన్నదే జగనన్న నినాదం
- ప్రతిఓటు జగనన్నకే దక్కాలి
- వైఎస్సార్ సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- నియోజకవర్గంలో విస్తృత ప్రచారం

వినుకొండ(నూజెండ్ల): చంద్రబాబు అంటే సూపర్ సిక్స్, సూపర్ ఎయిట్ కాదని పెద్ద గుండు సున్నా అని వైఎస్సార్ సీపీ నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ మండల పరిధిలోని ఎ.కొత్తపాలెం, నీలగంగవరం, కొప్పుకొండ, నడిగడ్డ, దొండపాడు, పానకాలపాలెం, భారతాపురం, తిమ్మాయపాలెం, ఉప్పరపాలెం గ్రామాల్లో నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ యర్రం వెంకటేశ్వర రెడ్డితో కలిసి వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు నీరాజనం పట్టారు. బాణాసంచా కాలుస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు బడుగు, బలహీన వర్గాలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూశారని ధ్వజమెత్తారు.

భారతదేశ చరిత్రలో నా ఎస్సీలు, నా బీసీలు, నా ఎస్టీలు, నా మైనార్టీలు అంటూ నినాదాన్ని తీసుకొని తన విధానమని చాటి చెప్పిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. చట్టసభల్లో నామినేటెడ్ పదవుల్లో పెద్ద ఎత్తున అవకాశాలు ఇచ్చి బడుగు, బలహీన వర్గాలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీలను స్మరించే నాయకులకు, పార్టీలకు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు ప్రజలు మరొక అవకాశం ఇవ్వాలన్నారు. పల్నాడు ప్రజలకు సేవ చేసేందుకు వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి ఆగని వలసలు

- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన డాక్టర్ గోపిరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు



నరసరావుపేటలో పార్టీలో చేరిన ముత్తనపల్లి గ్రామస్తులతో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



పార్టీలో చేరిన శబ్బయ్యకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



పార్టీ కార్యాలయంలో చేరిన 25వ వార్డు వాసులతో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

వినుకొండ(నూజెండ్ల): స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూజెండ్ల మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన గుమ్మా శబ్బయ్య టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో...

నరసరావుపేట: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీలో చేరికలు రోజురోజుకు భారీగా పెరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి మెచ్చి ఎంతోమంది పార్టీలో చేరుతున్నారు. సోమవారం ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో రొంపిచర్ల మండలం ముత్తనపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలు, అదేవిధంగా పట్టణంలోని 25వ వార్డుకు చెందిన తన్నీరు భాస్కర్, శ్రీకాంత్, వారి కుటుంబ సభ్యులు చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీలతో దోచుకోవటం తప్ప పేదలకు సంక్షేమ పథకాలు ఉండవని రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచేయాలని సూచించారు. రొంపిచర్ల నాయకులు చపారపు గోపాలరెడ్డి, పట్టణ బీసీసెల్ కన్వీనర్ అచ్చి శివకోటి, నాయకులు పాల్గొన్నారు.

మరో 30 కుటుంబాలు

నరసరావుపేట: పట్టణంలోని ప్రకాష్‌నగర్ పదో వార్డులో కందుల కోటిరెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు చెందిన వ్యక్తులు, మహిళలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం రాత్రి వారందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచి పనులకు ఆకర్షితులై వారందరూ పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమంతా మీవెంటే ..



చినకంచర్లలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని చినకంచర్ల, గుంటుపాలెం, బొందిలిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు విస్తృత స్థాయిలో ప్రచారం మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఇరువురినీ అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా స్వప్న, మణికుమారి, మండల కన్వీనర్ భీమని అంకారావు, సర్పంచులు పురేటి నాగేశ్వరరావు, చింతా విజయ్‌కుమార్, బోడాల వీరాంజినేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు గడుపూడి భాగయ్య, చింతా పేరయ్య, పాపసాని సురేష్, తిరివిధి రామారావు, అల్లూరి వెంకట్రావు, సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా మోషె, నారాయణరెడ్డి, గాలిరెడ్డి, కోటిరెడ్డి, వివిధ అభిమానులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

గణపవరంలో ఇంటింటి ప్రచారం



నాదెండ్ల: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే మరోదఫా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చెప్పారు. గణపవరం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కావటి శివనాగమనోహర్‌నాయుడు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌కు ఫ్యాను గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు తులం సుధాకర్, ఆదంవలి, సాగర్‌బాబు, నాయకులు కాటా వెంకటేశ్వర్లు, బొప్పూడి రామారావు, పొందూరి వెంకటేశ్వరరావు, తొండెపు వెంకటేశ్వర్లు, కొసన శివ, కెల్లంపల్లి శ్రీను, ఇక్కుర్తి శేషగిరి, రవి ఉన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ వైఎస్సార్ సీపీ

- వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- లింగారావుపాలెం, మైదవోలు గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



లింగారావుపాలెం ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులతో కావటి శివనాగ మనోహర్ నాయుడు

యడ్లపాడు: పనిచేసే మనసుండాలి... సాయం చేసే గుణం ఉండాలి... అభివృద్ధి చేసే లక్ష్యం ఉండాలి ఈ మూడింటికి కేరాఫ్ అడ్రస్ వైఎస్సార్ సీపీ అని పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి లింగారావుపాలెం, మైదవోలు గ్రామాల్లో పర్యటించారు. అడుగడుగునా రెండు పంచాయతీల్లోని ప్రజలు కావటికి హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ నీరాజనం పలికారు. తొలుత లింగారావుపాలెం గ్రామంలో ఎస్సీ కాలనీలోని రామాలయం, గ్రామంలోని శివాలయంలోనూ, మైదవోలులోని గ్రామదేవత పోలేరమ్మ గుడి, శివాలయంలో పూజలు చేశారు. ఎస్సీ కాలనీలోని చర్చి నందు ప్రార్థనలు నిర్వహించారు. ఎస్సీకాలనీల్లో ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందించిన నవరత్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అవ్వా-తాతలు, దివ్యాంగులు, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ స్థానికంగా ఉన్న సామాజిక, వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ ఇంటిబిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. నిత్యం అందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామాల్లో ప్రచార విజయరథంపై పార్టీ నాయకులతో కలసి రోడ్‌షో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రసంగించారు. మంచి మనసు, సాయం చేసే గుణం, ప్రగతికోసం పనిచేసే తత్వం కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. వైఎస్సార్ సీపీలో సాధారణ కార్యకర్తస్థాయి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గుర్తించి టిక్కెట్ ఇచ్చిన జగనన్నను తాను స్ఫూర్తిగా తీసుకుని అంకితభావంతో ప్రజాసేవకు సంకల్పిస్తానని భరోసా ఇచ్చారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే బూటకపు మాటలు ఎవరూ నమ్మవద్దన్నారు. తన ప్రతి అడుగు చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి కోసమే వేస్తానని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు, ఆ పార్టీ నాయకులు దురాగతాలను నియోజకవర్గ ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పార్టీని ప్రాణంగా నమ్మిన తెలుగు తమ్ముళ్ల భవిష్యత్‌ను సైతం నాలుగున్నరేళ్ల పాటు పూర్తిగా మరిచిపోయిన వారిని తీరును నేటికీ ఆపార్టీ శ్రేణులు మర్చిపోలేదన్నారు. కులమతాల వ్యత్యాసాలు పార్టీ వర్గ తారతమ్యాలు చూడకుండా పేదరికమే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సుపరిపాలన అందించిన జగనన్నకు ప్రజలందరూ మద్దతు నిచ్చి మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతరావు, సర్పంచ్‌లు షేక్ కరీమున్, గౌరు లక్ష్మయ్య, నాయకులు ఆలోకం వెంకట లక్ష్మీ నారాయణ శ్రీనివాసరావు సొంటినేని శివప్రసాద్, మాబు సుభాని, కనపర్తి సుబ్బారావు, కొల్లా పేరయ్య, మద్దు శ్రీనివాసరావు, సీతయ్య, విప్పర్ల రామారావు, షేక్ నాగూర్, గౌరు హనుమంతరావు, రాజేష్, ధర్నాసి రవికుమార్, శ్రీధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముందస్తు పన్ను చెల్లింపునకు ఆరురోజులే గడువు

నరసరావుపేట: ఈ ఆర్థిక ఏడాది ఆస్తి పన్నులను ముందస్తుగా చెల్లించి ఐదు శాతం రాయితీ పొందే అవకాశం ఇంకా ఆరురోజులు మాత్రమే ఉన్నందున వెంటనే పురప్రజలు పన్ను చెల్లించి పురపాలక అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అడ్వాన్స్ టాక్స్‌పై రెవెన్యూ అధికారులు, వార్డు కార్యదర్శులతో కౌన్సిల్‌హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ఎంత వసూలు చేశారు, పన్ను ఇంకా ఎంత వసూలయ్యే అవకాశం ఉందని అధికారులను ఆరా తీశారు.

నేటి నుంచి వేసవి సెలవులు

నాదెండ్ల: ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు మంగళవారం నుంచి ప్రకటించటంతో విద్యార్థుల్లో ఉత్సాహం రెట్టింపైంది. గత కొద్దిరోజులుగా ఒంటిపూట బడులు జరుగుతున్న విషయం విదితమే. మంగళవారం నుంచి జూన్ 11 వరకూ వేసవి సెలవులు ప్రకటించారు. 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. మంగళవారం గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందించారు.





